విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 25, మార్చి 2023

కులమతాలకతీతంగా సోదర భావంతో కలిసిమెలిసి పండుగలను జరుపుకోవాలి

విశాలాంధ్ర - నంద్యాల : కులమతాలకతీతంగా సోదర భావంతో హిందూ, ముస్లిం సోదరులు కలిసిమెలిసి ఐకమత్యంతో పండుగలను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి పిలుపునిచ్చారు. రంజాన్, శ్రీరామనవమి సందర్భంగా పీస్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. నంద్యాల జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి అధ్యక్షతన క్యాంప్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో పట్టణంలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో గల ముస్లిం, హిందువుల మత పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా రంజాన్, శ్రీరామనవమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పండుగలను అందరూ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని దానికి పోలీస్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. కొంతమంది ముస్లిం మత పెద్దలు రంజాన్ మాసం సందర్భంగా ఉపవాసం ముగించడానికి రాత్రి వేళలో హొటల్స్ మూసివేసే సమయం 11గంటల వరకు, ఉదయం నాలుగు గంటలకు తెరిచే విధంగా అనుమతి ఇవ్వాలనే విజ్ఞప్తి మేరకు ఎస్పీ సానుకూలంగా స్పందించి పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. టౌన్‌లో పికెట్స్, గట్టి బందోబస్తు ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకోవాలని, ఈద్గాల వద్ద పార్కింగ్ స్థలాలు కూడా ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశానికి హాజరైన హిందూ, ముస్లిం మత పెద్దలు శాంతి భద్రతల విషయంలో పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ ఆర్. రమణ, డిఎస్పి మహేశ్వర్ రెడ్డి, సిఐలు ప్రభాకర్ రెడ్డి, కృష్ణయ్య, సిఐ రవీంద్ర గారు,నంద్యాల 3 టౌన్ ఎస్సై నగీన, స్పెషల్ బ్రాంచ్ సిఐ దస్తగిరి బాబు, పీస్ కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల వైఖరి మార్చుకోవాలి

విశాలాంధ్ర - నంద్యాల : ప్రభుత్వ భూముల్లో సర్వేకు వచ్చిన విద్యుత్ అధికారుల వైఖరి మార్చుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు హెచ్చరించారు. విద్యుత్ అధికారులను వెనక్కి సాగనంపిన కొర్ర పోలూరు గ్రామ ప్రజలకు,రైతులకు సీపీఐసంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. గడివేముల మండలం కొర్రపోలూరు గ్రామంలో పేదలు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములలో గ్రామ ప్రజలు, రైతులు వ్యతిరేకిస్తున్న విద్యుత్ అధికారులు బలవంతంగా ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వే చేయడం దుర్మార్గమైన చర్య అని, సర్వే పనులను వెంటనే నిలిపివేయాలని ఎన్. రంగనాయుడు. జిల్లా సహాయ కార్యదర్శి. ఎస్. బాబా ఫకృద్దీన్‌లు డిమాండ్ చేశారు.

సచివాలయాల ద్వారా సర్వే వేగవంతం చేయండి

విశాలాంధ్ర - నంద్యాల : గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సర్వే వేగవంతం చేసి ప్రభుత్వం నిర్దేశించిన సర్వీసు లను నిర్ణీత కాలవ్యవధిలోగా అందించేందుకు ఎంపీడీవోలు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాలులో సచివాలయాల సర్వీసులు, ఉపాధి హామీ లేబర్ మొబలైజేషన్ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ నిశాంతి.టీ.,జిల్లాపరిషత్ డెప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, డ్వామా పిడి రామచంద్రారెడ్డి, డిఎల్డిఓ జనార్దన్ తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం లేకుండా పూర్తిస్థాయి దృష్టి సారించి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా ఐదు సంవత్సరాలలోపు బరువు తక్కువ గా ఉన్న పిల్లలు, 6నుండి 19సంవత్సరాల లోపు రక్త రక్తహీనత గల కౌమారదశ బాలికలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు తదితర వివరాల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పుట్టిన తేదీ సర్టిఫికెట్లు గడువులోపే జారీ చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జారీ, పుట్టిన తేదీ సర్టిఫికెట్లతో ఆధార్ అనుసంధానం, ఆయుష్మాన్ భారత్ సర్వే, హెల్త్ కార్డు సర్వే తదితర అంశాల్లో వచ్చే గురువారానికి పురోగతి కనిపించాలన్నారు. ప్రతిరోజు మధ్యాహ్నం 3నుండి సాయంత్రం5గంటల వరకు నిర్వహించే స్పందనలో సచివాలయం సిబ్బంది అందరూ హాజరు కావాలన్నారు.

తక్కువ ఖర్చుతో నాణ్యమైన దిగబడులు

విశాలాంధ్ర - అవుకు : వరి పంటలో తక్కువ ఖర్చులతో నాణ్యమైన దిగుబడులను సాధించవచ్చు అని మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు అన్నారు.శుక్రవారం అవుకు గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ప్రసాద రావు ఆధ్వర్యంలో వరి పంటలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంటలో తక్కువ ఖర్చుతో నాణ్యమైన అధిక దిగుబడులు పొందుటకు రైతులు చేపట్టవలసిన వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడం జరిగినది.వరిలో పురుగుల నివారణకు సమగ్ర సస్య రక్షణ చర్యలు చేపట్టాలని అందుకు గాను పురుగు ఉధృతి గమనించుటకు ఎకరాకు 6 లింగాకర్షక బుట్టలను అలాగే దీపపు పురుగులను అరికట్టడానికి పొలంలో జిగురు అట్టలను ఏర్పాటు చేయాలని తెలియజేశారు. వరి పంటలో పిలకల సంఖ్య పెరగటానికి పొలంలోని నీటిని తీసివేసి 24 గం. తరువాత మళ్ళీ నీరు కట్టాలని తెలిపారు.వరిలో అగ్గి తెగులు నివారణకు జీవ సంబంధ కీటక నాశిని అయిన సుడోమోనస్ అనే మందును ఎకరాకు ఒక కిలో పిచికారి చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు ఉమ దేవి,సింధియా గ్రామ రైతులు చాకలివెంకటేశ్వర్లు, బుగ్గ నాగన్న, మాయలూరి మధు, మద్దిలేటి రెడ్డి, సుబ్బయ్య,దొర్నిపాడు శివయ్య తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ తీర్మానం చేయడం అభినందనీయం

విశాలాంధ్ర - పాములపాడు : దళిత క్రిస్టియన్లను ఎస్సీ జాబితాలోనే చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడం అభినందనీయమని అందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలని మండల ఎస్సీ సెల్ వైసీపీ నాయకులు మురహరి రాజన్న తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ దళిత క్రిస్టియన్లు మతం మారినంత మాత్రాన వారిని జీవితాలు మారవని కులం మారదుని అలాంటప్పుడు దళితులకు మాత్రమే మతం మారినంత మాత్రాన బీసీసీలుగా గుర్తించడం అన్యాయమని ఇలాంటి సమస్యను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దళిత క్రిస్టియన్ల సమస్యలను గుర్తించి చొర్వ తీసుకుని అసెంబ్లీ సమావేశాల్లో దళిత క్రిస్టియన్లను ఎస్సీ జాబితాలో చేర్చాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపడం హర్షించదగ్గ విషయమని ఆయన తెలిపారు. కేంద్రం కూడా సానుకూలంగా స్పందించి రాష్ట్రంలోనే కాక దేశంలోని దళిత క్రిస్టియన్లను ఎస్సీ జాబితాలో చేర్చాలని ఆయన కోరారు.

పాడి రైతులకు బోనస్ చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర - అవుకు : మండలంలోని కునుకుంట్ల గ్రామంలోని పాడి రైతులకు బోనస్ చెక్కులను తెలుగుదేశం నాయకులు గుడాల మురళీధర్ రెడ్డి, గూడాల ప్రతాపరెడ్డి లు పంపిణీ చేశారు. విజయ డైరీ మేనేజర్ నాగరాజు ఆధ్వర్యంలో శుక్రవారం పాడి రైతులకు బోనస్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం నాయకులు గూడాల మురళీధర్ రెడ్డి, గుడాల ప్రతాపరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని పాడి పరిశ్రమ రైతులు మరిన్ని లాభాలతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. కర్నూల్ మిల్క్ యూనియన్ నాలుగు జిల్లాలకు కలిపి మొత్తం ఐదు కోట్ల రూపాయలను బోనస్ గా విజయ డైరీ అందిస్తుందని మేనేజర్ నాగరాజు తెలిపారు. ప్రతి లీటర్ కు రెండు రూపాయల చొప్పున బోనస్ గా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఉప సర్పంచ్ రామకృష్ణారెడ్డి,పాడి రైతులు పాల్గొన్నారు.

భూ కబ్జాలు అరికట్టడంలో విఫలమైన అధికారులు

విశాలాంధ్ర - బనగానపల్లి : బనగానపల్లె పట్టణంలో భానుముక్కల సర్వే నంబర్లు 153,152,151,70బంజర స్థలాలను స్థలాలను (ప్రభుత్వ స్థలం) అధికార పార్టీ నాయకులు కబ్జాలు చేసి లో ఇండ్ల ప్లాట్లను వేసి సొమ్ము చేసుకుంటున్న చోద్యం చేస్తున్నారని నంద్యాల జిల్లా గిరిజన సమైక్య అధ్యక్షుడు కాలింగ రాముడు, ఏఐటియుసి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బాలకృష్ణ పేర్కొన్నారు. వెంటనే వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. బనగానపల్లి పట్టణంలో ఇంటి స్థలాలు లేని 500 మంది నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పలుమార్లు తహసిల్దార్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ముస్లిం మైనార్టీ నాయకుడు కాజా, రఫీ సిపిఐ నాయకుడు ఖాదర్ బాషా, ఎమ్మార్పీఎస్ నాయకుడు మునయ్య మాల మహానాడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఐకానిక్ బ్రిడ్జి కాదు... బ్రిడ్జి కమ్ బ్యారేజ్ కావాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : రాయలసీమ ప్రజలు సిద్దేశ్వరం వద్ద ఐకానిక్ బ్రిడ్జి కాదు బ్రిడ్జి కమ్ బ్యారేజ్ కావాలని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పచక్రపాణి రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాలలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పలు సమస్యలపై వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలియజేశారు. ఆత్మకూరు పట్టణంలో, వెలుగోడు, బండి ఆత్మకూరు, మహానంది మండలంలో అర్హులైన వారందరికీ ఇంటి స్థలాలు ఇండ్లు ఇవ్వాలని అసెంబ్లీలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కోరారు. బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మించడం వలన రాయలసీమ ప్రాంత ప్రజలకు, నెల్లూరు ప్రకాశం జిల్లాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర - బనగానపల్లె : బనగానపల్లె పట్టణం రవ్వలకొండ క్షేత్రంలో వెలసిన వీరప్పయ్య స్వామి ఆనంద్రాశ్రమం,గోశాల దేవస్థానముల వద్ద ఆనందాశ్రమ వ్యవస్థాపకులు, పీఠాధిపతులు జ్ఞానేశ్వరానంద స్వామి ఆధ్వర్యంలో ఈనెల 25నుంచి 27వరకు వీరప్పయ్య స్వామి, గాయత్రీ దేవి, దక్షిణా మూర్తి స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలను మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు ఆనందాశ్రమం నిర్వాహకులు జ్ఞానేశ్వరానంద స్వామి శుక్రవారం తెలిపారు. కాలజ్ఞాన తత్వవేత్త, విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి నడయాడిన బనగానపల్లె రవ్వలకొండపై ఒక గుహలో బ్రహ్మంగారు కాలజ్ఞానం రచించి ఆ కాలజ్ఞానం ప్రతులను తనకు గోవులకాపరిగా ఆశ్రయం ఇచ్చిన గరిమిరెడ్డి అచ్చమాంబ నివాసమున్న ప్రాంతంలో ఒక నేల మాలిగ లో కాలజ్ఞాన ప్రతులను దాచి ఉంచటంతో బనగానపల్లె బ్రహ్మంగారు నడయాడిన పవిత్ర స్థలంగా ప్రఖ్యాతిగాంచింది.

క్షయ వ్యాధి నిర్మూలన మన అందరి బాధ్యత

విశాలాంధ్ర - నంద్యాల : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ క్షయవ్యాధి నివారణ విభాగం ఆధ్వర్యములో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటరమణ అధ్యక్షతన ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డిఎంహెచ్ఓ కార్యాలయం నుండి సాయిబాబానగర్ సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ మానవహారం ఏర్పడి టీబీ అంతం మన పంతం అంటూ నినాదాలు, ప్రతిజ్ఞ చేసి తిరిగి ర్యాలీ ఆసుపత్రి ఆవరణం వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ స్వర్ణలత, ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్. ప్రసాద్ రావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ జఫ్రుల్లా, ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, మైక్రోబయాలజీ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాసులు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రభావతి, వైద్యులు మల్లికార్జునరెడ్డి, సునీత, జగదీశ్ చంద్రారెడ్డి, చంద్రశేఖర్, కాంతారావు లక్ష్మి ప్రసన్న, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ : క్షయ వ్యాధి నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు తీసుకుంటూ ఉన్నా యని వైద్యాధికారులు రాబర్ట్ కెనడీ, అశోకులు పేర్కొన్నారు. హెల్త్ సూపర్వైజర్‌కృష్ణ,వైద్యసిబ్బంది,ఆశావర్కర్లు పాల్గొన్నారు.

చాగలమర్రి : గ్రామాల్లో క్షయ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైద్యులు అంజలి, ఇమాన్లు తెలియజేశారు. సిహెచ్ఓ రమణమ్మ,హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటమ్మ. సూపర్వైజర్లు రామచంద్రుడు, సీతా రాముడు,ప్రమీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు టౌన్ : టీబి యూనిట్ టీబి సూపర్ వైజర్లు రవికుమార్, మస్తానయ్య అధ్యక్షతన ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మలేరియా కార్యాలయం ఆవరణలో క్షయవ్యాధికి కారణమైన మీకో బాక్టీరియం ట్యూబర్ క్లోసిస్ బాసిలైని కనుగొన్న రొబెర్ట్ కాక్ శాస్త్రవేత్త చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ ర్యాలి లో మునిసిపల్ చైర్ పర్సన్ డాక్టర్ అసియా మారూఫ్, వైద్యాధికారులు పవనకుమార్, గోపాల్, బెంగురియన్, మొహమ్మద్ బేగ్, సి హెచ్.ఓ మోహన్, సూపర్వైజర్లు రమణమ్మ, మాలిక్ బాషా, సౌజన్య, మెరిబా కో-ఆర్డినేటర్ జుల్ఫి, వైద్య సిబ్బంది, అసియా మారూఫ్ వైద్యాధికారులు పవన్, గోపాల్, బెంగురిన్, మొహమ్మద్ బేగ్ వైద్యసిబ్బంది,మెరిబా సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బనగానపల్లి : మండలంలోని టంగుటూరు గ్రామాల్లో క్షయ వ్యాధి దినోత్సవము సందర్భంగా మెడికల్ ఆఫీసర్ శివ శంకరుడు ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ సొహిల్ బాబు, ఎంపిహెచ్ఈఓ వెంకటేశ్వర్లు, ఎంపిహెచ్ఎస్ అయ్యమ్మ, స్టాఫ్ నర్సులు, స్కూల్ హెడ్మాస్టర్ టీచర్లు ఏఎన్ఎం, ఆశలు,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అవుకు : క్షయ వ్యాధిని నిర్మూలించడానికి మనందరం కృషి చేయాలి అని ఆరోగ్య కార్యకర్తలు వెంకటేశ్వరమ్మ,దానములు అన్నారు.ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవము సందర్భముగా అవుకు మండలంలోని ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అవుకు పట్టణంలో క్షయ వ్యాధి పై అవగాహన సదస్సు మరియు ర్యాలీ వైద్య అధికారులు డాక్టర్ టి వినోద్ కుమార్ మరియు డాక్టర్ జి.యమున గార్ల ఆదేశాల మేరకు చేయడం జరిగిందనీ ఆరోగ్య కార్యకర్తలు వెంకటేశ్వర దానమ్మ లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, సూపర్వైజరి సిబ్బంది, టీబి సిబ్బంది కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

నందికొట్కూరు : పట్టణంలోని స్థానిక ఏపీ ఎన్జీవోస్ భవనం నందు శుక్రవారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన డాక్టర్ రాబర్ట్ కాక్ జర్మనీ దేశస్థుడు 1882లో టిబి బ్యాసిలై నీ కనుగొనడం జరిగిందని 1843లో డిసెంబర్ 11 జన్మించి, 1910 మే 27 మరణించారని ఆయన జ్ఞాపకార్థం 24 మార్చ్ న ప్రపంచ క్షయ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

జూపాడుబంగ్లా : మండలంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం నందు జాతీయ నిర్మల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గురుకుల పాఠశాల విద్యార్థులచే ర్యాలీ చేయించి క్షయ వ్యాధి అంతం మనందరి పంతం అంటూ క్షయ వ్యాధి నిర్మూలన మన అందరి బాధ్యత అంటూ విద్యార్థులచే కలిసి వైద్య బృందం ర్యాలీ చేశారు. డాక్టర్ గంగాధర్, సిహెచ్ఓ వహాబ్, ఆరోగ్య పర్యవేక్షకులు రాముడు,విజయలక్ష్మి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది,ఆరోగ్య కార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశ కార్యకర్తలు క్షయ వ్యాధిగ్రస్తులు పాల్గొన్నారు.

వెలుగోడు : ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవ ఒను మండలంలోని వేల్పనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో "టీబీ అంతం మన పంతం "అంటూ. నినాదాలు,ప్రతిజ్ఞ చేశారు. ఎవరికైనా రెండు వారాలు మించి దగ్గు ఉంటె టీబీ పరీక్షా ప్రభుత్వ ఆసుపత్రులో ఉచితంగా చేసుకోవా లని,వ్యాధి సోకినా వారికీ ప్రభుత్వం తరపున మంచి మందుల తో పాటు ఆహారం కోసం ప్రతి నెల 500 రూపాయలు అందించడం జరుగుతున్న దని. టీబీ సోకిన వారు 6 నెలల మందులతో పాటు మంచి ఆహారం తినాలని. వ్యాధి పూర్తిగా నయం చేసుకోవాలని కోరారు.శ్రీనివాసులు, దానమ్మ, రామాంజనేయులు ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఆహ్లాదకర పోటీలు నిర్వహించడం అభినందనీయం

విశాలాంధ్ర - నంద్యాల : ఉగాది సందర్భంగా సాంబవరం గ్రామంలో జరిగిన ఎడ్ల పందెలను ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జూపల్లి రాకేష్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమమును ప్రారంభించారు. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎడ్ల పందేలు ఎంతో ఆహ్లాదన్నిస్తాయని, పండుగ సందర్భంగా ఇటువంటి ఆహ్లాదకర పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. తన స్వగ్రామంలో ఇలాంటి కార్యక్రమానికి తనను ఆహ్వానించినందుకు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు జూపల్లి ప్రభాకర్ రెడ్డి, మద్దిలేటిరెడ్డి, శేఖర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, ఆదినారాయణ, సుహులయ్య, జింకల కొండన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడీ చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-డోన్ : దళితులపై దాడీ చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మోట రాముడు డిమాండ్ చేశారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నంద్యాల మండలంలోని మునగాల గ్రామానికి చెందిన నరహరి అనే దళిత కులానికి చెందిన వ్యక్తి ఉగాది పండగ దినాన్ని పురస్కరించుకొని దైవ దర్శనం కోసం గుడిలోకి వెళుతుంటే అక్కడ అగ్రకులాల వారు కుల వివక్షత చూపుతూ దాడి చేయడం తగదని ఇది సిగ్గుపడే చర్య అని దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. గతంలో దళితులు మూతికి ముంత ముడ్డికి చీపురు కట్టుకొని తిరిగేటి రోజులలో మహానుభావుడు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలన హక్కులు పొందుతూ గుండెల మీద చేతులు వేసుకొని జీవిస్తున్న తరుణంలో నేటికీ ఇలాంటి సంఘటనలు జరగడం సిగ్గుచేటు అని అన్నారు. ఏది ఏమైనా అధికారులు జరిగిన సంఘటనపై తగు చర్యలు తీసుకొని బాధితునికి న్యాయం చేయాలని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు.

బలపాల పల్లెలో టెన్షన్ టెన్షన్

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : మండల పరిధిలోని బలపాలపల్లె గ్రామంలో ఇరువర్గాల మధ్య గొడవలతో టెన్షన్ టెన్షన్వాతావరణం నెలకొంది.వివరాలలోకి వెళితే బలపాల పల్లె గ్రామంలో గురువారం బీరప్ప స్వామి జాతర సందర్భంగా అధికార వైసీపీ నేతలు ఆర్కెస్ట్రా కార్యక్రమం నిర్వహిస్తూ, ఆ సందర్భంలోనే వైసీపీ నేతలు అనుచిత వ్యాఖ్యలు ప్రతిపక్ష టీడీపీ కి చెందిన పోలూరు బ్రదర్స్ పై చేశారని,మొదట ఒకరికొకరు తోపులాడుకున్నారని,ఘర్షణ ముదురడంతో వైసీపీ చెందిన సుబ్రహ్మణ్యం, సర్పంచ్ భర్త ఎద్దులన్న, అతని అనుచరులను పోలూరు బ్రదర్స్, వారి అనుచరులు గ్రామంలోని వీధిల వెంట వెంబడించి కొట్టినట్లు సమాచారం. అదే సమయంలో వైసిపి నేతలు సైతం టీడీపీ వాళ్లపై రాళ్ళ దాడి చేశారని,ఒకరినొకరు పరస్పర ఫిర్యాదు పోలీస్ స్టేషన్‌లో ఇచ్చారు. ఘటన పై అప్రమత్తంగా ఉన్న సీఐ ప్రియతమ్ రెడ్డి తమ సిబ్బంది తో గ్రామంలోకి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.ఈ నేపథ్యంలో గ్రామంలో ఘర్షణలు మరలా చోటుచేసుకోకుండా సీఐ ప్రియతమ్ రెడ్డి, ఎస్సైలు శివ శంకర నాయక్,సురేష్,జగదీష్ రెడ్డి,పోలీస్ సిబ్బంది తో గట్టి చర్యలు చేపడుతూ,పికెటింగ్ చేపడుతున్నారు. విచారణలో భాగంగా సీఐ ప్రియతమ్ రెడ్డి నిందితులను స్టేషన్ కు తరలించి, విచారణ చేపడుతున్నారు. ఉమ్మడి జిల్లాలోనే ప్రశాంతతకు మారు పేరుగా ఉన్న బేతంచెర్లమండలంలో కొద్ది రోజులుగా జరుగుతున్న పరిణామాలు, సంఘటనలపై ఎప్పుడూ ఏమి జరుగుతుందోనని,మండల ప్రజలు ఒకింత ఆందోళనలతో బెంబేలెత్తిపోవడం పెద్ద చర్చనీయాంశంగా మారింది.

పంచుపర్తి అనురాధ గెలుపు సందర్భంగా పద్మశాలీల సంబరాలు

విశాలాంధ్ర - బనగానపల్లె : పంచమూర్తి అనురాధ టీడీపీ ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా గెలుపొందిన సందర్భంగా బనగానపల్లి నియోజకవర్గం చేనేత,పద్మశాలి వర్గం వారు పట్టణంలోని టీడీపీ కార్యాలయం నందు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ కటౌట్ కు భారీ పూలమాల వేసి కేక్ కట్ చేశారు. బనగానపల్లె నియోజవర్గం చెందిన చేనేతలు సంబరాలు చేసుకున్నారు. బీసీ సెల్ అధ్యక్షుడు భూషన్న, యాగంటి పల్లె ఉపసర్పంచ్ మౌలీశ్వర్ రెడ్డి, పాతపాడు సింకేశ్వర్ రెడ్డి, వేములపాడు సర్పంచ్ గుర్రప్ప, చౌడయ్య, వెంకటేశ్వర్లు, వెంకటరమణ, బాబు,పల్ల తిమ్మరాజు, ప్రహ్లాదుడు, మధుసూదన్ ,నరసింహుడు ,లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర - చాగలమర్రి : ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పంచుమర్తి అనురాధ ఎమ్మెల్సీగా ఎన్నికైన సందర్భంగా చాగలమర్రి పట్టణంలో టిడిపి నాయకులు సంబరాలు జరిపారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నంద్యాల పార్లమెంటు బీసీసెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇక వైకాపా పని అయిపోయిందన్నారు. రాష్ట్రంలో వైకాపాకు వ్యతిరేక పవనాలు వీస్తున్నాయన్నారు. రానున్న రోజుల్లో టిడిపి విజయ ఢంకా మోగించడం ఖాయమన్నారు. ఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తినరసింహులు, టిడిపి నాయకులు వీరంరెడ్డి భాస్కరెడ్డి, నారాయణరెడ్డి, సల్లా ధనుంజయుడు, టైలర్ బాష, చోటు, కామిశెట్టి రమేష్, కసినేని ఓబులేసు, గుణ, భాషా సంజీవి మోహన్ పాల్గొన్నారు.

ఘనంగా పెద్దమ్మ తల్లి 16రోజుల పండుగ

విశాలాంధ్ర - బనగానపల్లి : మండల పరిధిలోని టంగుటూరు గ్రామ శివారులో పెద్దమ్మ 16రోజులు పండగ గ్రామ పెద్దలు ,గ్రామ ప్రజలు పెద్దమ్మ కమిటీ మెంబర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దేవరపుర్తిట్కనా 16రోజులకు గ్రామ పులిమేర నందు పెద్దమ్మ తల్లికి విశేష పూజలు చేయడం జరుగుతుంది. రాష్ట్రస్థాయి ఎద్దుల పోటీలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

కార్యకర్త మృతికి నివాళి

విశాలాంధ్ర - బనగానపల్లె: మండలం పరిధిలోని ఇల్లూరు కొత్తపేటకు చెందిన మాజీ సర్పంచ్ యనగనూరు వెంకట్రామిరెడ్డి మేనల్లుడు కొమ్మిరెడ్డి మౌళీశ్వరరెడ్డి (42)సం విద్యుత్ ఘాతంతో మరణించినందున, వారి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన,బనగానపల్లె మాజీ శాసనసభ్యులు బీసీ జనార్దన్ రెడ్డి ,పట్టణ మాజీ సర్పంచి బీసీ రాజారెడ్డి.ఈ కార్యక్రమంలో మిట్టపల్లి గ్రామ సర్పంచ్ తులసి రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి ,గోపాల్ పిఏ మురళీమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చర్మ వ్యాధుల లేజర్ క్లినిక్ ప్రారంభం

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల సంజీవనగర్ గేట్ దగ్గర ప్రముఖ చర్మ వ్యాధి నిపుణులు డాక్టర్ కౌశిక్ కుమార్ అత్యాధునిక లేజర్ పరికరాలతో ఎర్పాటు చేసిన చర్మ వ్యాధుల క్లినిక్‌ను ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక పరికరాలతో చర్మవ్యాధుల క్లినిక్ ప్రారంభించడం అభినందనీయమన్నారు. డాక్టర్ కౌశిక్ కుమార్ మాట్లాడుతూ అవాంఛిత రోమాలు లేజర్ ద్వారా సురక్షితంగా తొలగించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో భగవత్ సేవా సమాజ్ అధ్యక్షులు సూరయ్య, పాత్రికేయులు జనార్దన్ రెడ్డి, లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ శ్రీకాంత్, చిన్న పిల్లల వైద్యులు సురేంద్ర రెడ్డి, మధుసూదన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

30 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరిక

విశాలాంధ్ర - నందికొట్కూర్ : నందికొట్కూరు పట్టణానికి చెందిన స్థానిక ఏబీఎం పాలెం వాసులు వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన బొల్లెద్దుల కుటుంబానికి చెందిన 30 మంది కుటుంబాలు శుక్రవారం అల్లూరు గ్రామంలోని టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో వైసిపి నుంచి టిడిపిలో చేరారు. వారిని సాధారణంగా ఆహ్వానించి వారికి టిడిపి కండువాలు కప్పి పార్టీలో చేర్చుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చేరినవారు బుల్లెద్దుల జంబులయ్య, శేఖర్, పెద్ద జంబులు, భాస్కర్, బాలస్వామి, రమణ తదితరులు పార్టీలో చేరడం జరిగింది.

చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకమని ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి అన్నారు. అహోబిలం సెక్టార్ 15వ అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహార పక్షోత్సవాలలో భాగంగా గర్భవతులు, బాలింతల కోసం చిరుధాన్యాలు, బాలామృతంతో చేసే రకరకాల వంటలపై డెమో నిర్వహించారు. సూపర్వైజర్ మాట్లాడుతూ బాలింతలకు, గర్భవతులకు చిరుధాన్యాలు తినడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు అన్నారు. అంగన్వాడి టీచర్లు అరుణ, ముంతాజ్, సుశీల, గౌసియా, మహబూబ్ బి,విజయతో పాటు ఆయాలు పాల్గొన్నారు.

సిసి రోడ్లు,డ్రైనేజీలు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : పట్టణం నందు 33 వ వార్డు లక్ష్మణ్ పేటలో లింగన్న గౌడ్ కాలనీలో కనీసం సిసి రోడ్లు, డ్రైనేజీలు లేక ఆ కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాబట్టి తక్షణమే సిసి రోడ్, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చే శారు. శుక్రవారం సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో లింగన్న గౌడ్ కాలనీవాసులతో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, పట్టణ సహాయ కార్యదర్శి బాలరాజు,సమీవుల్లా నిరసన తెలియచేశారు. ఈ సందర్భంగా వార్త మాట్లాడుతూ లక్ష్మీ పేట నందు లింగన్న గౌడ్ కాలనీలో ఇప్పటికి కనీసం మౌలిక సదుపాయాలైన సిసి రోడ్లు, డ్రైనేజ్ వంటివి లేక కాలనీ ప్రజలు రోజు నానా ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా డ్రైనేజ్ వ్యవస్థ లేక వారి గుడిసెలు ముందునే మురుగు మీరు గుంతలు తవ్వుకోవడం జరిగిందనీ మొరుగునీరు నిలవడం వల్ల ఆ కాలనీవాసులు అనారోగ్యానికి గురవుతున్నారని వారు తెలిపారు. ఇక్కడ గెలిచిన టీడీపీ, వైసీపీ పార్టీ కౌన్సిలర్లు ఏమాత్రం అభివృద్ధి చేయకుండా ఓట్లతో రాజకీయం చేయడం జరిగిందని,ఈ వార్డులో టీడిపి కౌన్సిలర్ గెలిచాడని కోపంతో వైసీపీ నాయకులు, మున్సిపల్ అధికారులు లింగన్న గౌడ్ కాలనీలో సీసీ రోడ్లు,డ్రైనేజీలు ఏర్పాటు చేయడంలో వైఫల్యం చెందారని వారు తెలిపారు. ఈ వార్డ్‌లో వస్తున్న బై ఎలక్షన్లో వైసీపీ,టీడిపి పార్టీలకు గుణపాఠం చెప్పాలని కాలనీ ప్రజలకు వారు తెలిపారు. సీపీఐ నాయకులు మల్లికార్జున గౌడ్, కాజా,వీరేష్,నబీ సాబ్,రామంజి, కాలనీ ప్రజలు తిమ్మక్క, నాగవేణి, హుస్సేన్ బి. శకుంతల,రామలక్ష్మి,మైబూన్,ప్రమీల,పద్మ,నీలమ్మ పాల్గొన్నారు.

కౌలు రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర - పత్తికొండ : ఈనెల 28న విజయవాడలో జరిగే కౌలు రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏర్పాటు చేసిన ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, భూ యజమానితో సంబంధం లేకుండా కౌలు రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి సదస్సులో చర్చించి భవిష్యత్ పోరాటాలకు సన్నద్ధమవుతామని తెలిపారు. రాష్ట్ర సదస్సుకు కర్నూలు జిల్లా నుండి కౌలు రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, పట్టణ కార్యదర్శి ఎస్.రామాంజనేయులు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి, కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జోహారాపురంకాశి, జిల్లా సమితి సభ్యులు మద్దిలేటి పాల్గొన్నారు.

రైల్వే లైన్ నిర్మాణం కొరకు భూ సేకరణ

విశాలాంధ్ర - చిప్పగిరి : నూతన రైల్వే నిర్మాణం కొరకు చిప్పగిరి మండల పరిధిలోని నంచర్ల గ్రామ సమీపంలో మండల తహశీల్దార్ లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో భూ సేకరణ పనులను చేపట్టడం జరిగింది. శుక్రవారం పత్తికొండ రెవెన్యూ డివిజన్ అధికారి మోహన్‌దాస్ భూ సేకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంటకల్ నుండి డోన్ మధ్యలో నంచర్ల గ్రామ సమీపంలో మల్లప్ప గేట్ దగ్గర మండల పరిధిలోని మూడు కిలోమీటర్ల మేర నూతన రైల్వే నిర్మాణం కొరకు ఒక ఎకరా భూమి అవసరం ఉందని ఇందుకుగాను భూ సేకరణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం నంచర్ల గ్రామంలోని ప్రాథమికున్నత పాఠశాల నందు మధ్యాహ్న భోజన పథకమును పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థిని విద్యార్థినిలకు మధ్యాహ్న భోజనం అందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమిలింగప్పకు సూచించారు. అదేవిధంగా మండల పరిధిలోని బెల్డోన గ్రామ సచివాలయమును పత్తికొండ రెవెన్యూ డివిజన్ అధికారి మోహన్ దాస్ ఆకస్మిక తనిఖీ చేశారు. సచివాలయ ఉద్యోగులు సరైన సమయంలో విధులకు హాజరై గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు సమస్యలను తెలుసుకొని పరిష్కరించాల్సిన బాధ్యత ఉద్యోగస్తులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లక్ష్మీనారాయణ, మండల సర్వేయర్ నారాయణ, మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదల్, నంచర్ల రెవెన్యూ కార్యదర్శి రంగన్న, బెల్డోన పంచాయతీ కార్యదర్శి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులందరూ ఉత్తీర్ణులు కావాలి

విశాలాంధ్ర - హెూళగుంద : కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో చదివి పదో తరగతి విద్యార్థులందరూ తప్పకుండా వంద ఉత్తీర్ణులు కావాలని అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ వేణుగోపాల్ విజ్ఞప్తి చేశారు కేజీబీవి కేంద్రాన్ని శుక్రవారం ఆయన తనిఖీ చేసి రికార్డులను నాడు నేడు అభివృద్ధి పనులను పరిశీలించారు. విద్యార్థులకు చక్కటి ప్రణాళికలతో విద్యా బోధన చేయాలని లెసన్ ప్లాన్ డైరీలు రాయించాలని ఆన్లైన్లో నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. పాఠశాల ఆవరణంలో మొక్కలను నాటి చెట్లుగా పెంచాలని సిబ్బందిని కోరారు.విద్యార్థులు పరీక్షలు అంటే భయపడకుండా ప్రశాంత మనసుతో పరీక్షలు రాయాలని అన్నారు. విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని వసతులు కల్పిస్తున్నామని నాణ్యమైన భోజనాన్ని అందించాలని స్పెషల్ ఆఫీసర్ రుక్సానా బేగంకు ఆదేశాలిచ్చారు. తనిఖీ కార్యక్రమంలో సిబ్బంది నాడు నేడు ఏయి విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేలాల్లో పెరిగిన పంచాయతీ ఆదాయం

విశాలాంధ్ర - కోసిగి : స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సర్పంచ్ కుమారి అయ్యమ్మ, ఎంపీపీ పెండేకల్లు ఈరన్న అధ్యక్షతన,డిఎల్పివో నూర్జహాన్, పంచాయతీ కార్యదర్శి చంద్ర శేఖర్, ఆధ్వర్యంలో 2023- 24 సంవత్సరానికి గాను పంచాయతీ వేలాలు నిర్వహించారు. ఈ వేలం పాటలో గత ఏడాది కంటే ఈ ఏడాది పంచాయతీ ఆదాయం స్వల్పంగా పెరిగింది.వారపు సంత 2,75.500,నాడిగేని.నరసమ్మ, బండి మెట్ట17,40.000 లకు నాడిగేని. అయ్యన్న, వేలంపాటలో దక్కించుకున్నారు. చిన్న కమేళ 28,000 కురేషి.దుబ్బ నూర్ అహ్మద్ , పెద్ద కమేళాను సంజిపోగు.అయ్యప్ప 80 వేల రూపాయలకు వేలం పాటలో దక్కించుకున్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది 29,500(ఇరవై తొమ్మిది వేల ఐదు వందలు) రూపాయలు అధికంగా వచ్చినట్లు పంచాయతీ అధికారులు తెలిపారు. వైసీపీ నాయకులు పాల్గొన్నారు. వేలం పాటలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోసిగి సీఐ ఏరీషావలి, ఎస్ఐ రాజారెడ్డి,సిబ్బందితో కలిసి గట్టి బందోబస్తు నిర్వహించారు.

మండల టీడీపీ కన్వీనర్‌గా డాక్టర్ తిప్పయ్య

విశాలాంధ్ర- హెూళగుంద : మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గా సీనియర్ నాయకుడు డాక్టర్ తుంబలం తిప్పయ్య శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఆలూరు నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జ్ కోట్ల సుజాతమ్మ అన్నారు. మండల టీడీపీ కార్యాలయలో జరిగిన కార్యకర్తలు ,నాయకుల సమావేశంలో నూతల మండల కన్వీనర్‌గా డాక్టర్ తిప్పయ్యను ఎన్నుకున్నారు. మండల టిడిపి కన్వీనర్‌గా ఎన్నికైన డాక్టర్ తిప్పయ్యకు ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ కోట్ల సుజాతమ్మ టిడిపి నాయకులు కార్యకర్తలు పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య మాట్లాడుతూ మండల కన్వీనర్‌గా ఎన్నిక చేసిన టిడిపి ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మకు టిడిపి కార్యకర్తలకు నాయకులకు అనుబంధ సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయడానికి ప్రతి టీడీపీ కార్యకర్త సైనికుల పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.

టిడిపి వల్లే బీసీలకు అగ్ర పీఠం

విశాలాంధ్ర - హెూళగుంద : తెలుగుదేశం పార్టీ వల్లే బీసీలకు అగ్ర పీఠం దక్కుతుందని సీనియర్ టిడిపి నాయకులు ఈ గోవింద గౌడ్ ఎస్ పంపాపతి ఎర్రి స్వామి వీరన్న గౌడ పీరన్నఈరప్ప నాగచినిగిసాబ్ అన్నారుహెూళగుందా విజయదుర్గ పెట్రోల్ బంక్ లో శుక్రవారం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కోటాలో బీసీ మహిళ తెలుగుదేశం అభ్యర్థి మంచు మరిది అనురాధ గెలుపు పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు చంద్రబాబు నాయుడు వల్లే బీసీ మహిళలకు బీసీలకు రాజకీయ స్థానాలు దక్కాయని కొనియాడారు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వాల్మీకులకు ఎస్టీ జాబితాలో చేర్పిస్తామని బూటకపు అసెంబ్లీ తీర్మానాలు ప్రవేశపెట్టారని ఆరోపించారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు వాల్మీకిల్లో ఎస్టీ ఎస్టీ జాబితాలో చేర్పించడానికి అసెంబ్లీలో తీర్మానం చేసి అండంగా నిలిచారని అన్నారు ముఖ్యమంత్రికి వాల్మీకిలను ఎస్టీ జాబిలో చేర్చాలని ధైర్యం ఉంటే కేంద్రంతో చర్చించి పార్లమెంట్ రాజ్యసభలో తీర్మానించి చట్టాన్ని ఆమోదింప చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేకం వల్లే ఎమ్మెల్యే కోటాలో వైకాపా ఎమ్మెల్సీ అభ్యర్థి ఓడిపోయారని ఇంతకన్నా నిదర్శనం ఇంకేం కావాలని ప్రశ్నించారు వచ్చే ఎన్నికల్లో టిడిపి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడుతుందని స్పష్టం చేశారు మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు కొనసాగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

వైద్యులు, సిబ్బంది రోగులకు చేసిన సేవలు అమోఘం

విశాలాంధ్ర - కర్నూలు : ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఓల్డ్ లెక్చరర్ గ్యాలరీ నుండి ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్నూలు జిల్లా కలెక్టర్ శ్రీ.పి కోటేశ్వరరావు ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణం నుండి కర్నూలు వైద్య కళాశాల వరకు ర్యాలీలో కలెక్టర్ పాల్గొన్నారు. జాతీయ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్యులు, సిబ్బంది పేషెంట్స్‌కు చేసిన సేవలకు వారికి సర్టిఫికెట్స్, మేమెంటోస్‌తో సత్కరించి వారు చేసిన సేవలు గురించి పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమానికి కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల పర్యవేక్షకులు డాక్టర్ నరేంద్రనాథ్ రెడ్డి, డిప్యూటీ సూపరింటెండెంట్ డా.ప్రభాకర రెడ్డి, కర్నూలు వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్, డా.సాయి సుధీర్, డిఎం అండ్ హెచ్ఓ డా.రామగిడ్డయ్య, డిఐఓ డా.ప్రవీణ్ కుమార్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్ డా.శివ బాల నగాంజన్, ఐఎంఏ ప్రెసిడెంట్ డా.రమేష్, డా.మోక్షజ్ఞుడు, డా.భాస్కర్, వైద్యులు, అధ్యాపకులు, నర్సింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

యువతిని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - చిప్పగిరి : దళిత యువత రమాదేవిని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని శుక్రవారం రాయలసీమ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చిప్పగిరి లక్ష్మీనారాయణ మాదిగ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చిప్పగిరి లోనే ఆయన పాత్రికేయులు తో మాట్లాడుతూ అనంతపురం జిల్లా నార్పాల మండలం బొందలవాడ గ్రామానికి చెందిన దళిత మహిళ రమాదేవిని హత్య చేసిన జాఫర్ వలిని కఠినంగా శిక్షించాలన్నారు. దళిత యువతి రమాదేవి తప్పిపోయిందని యువతి తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు పట్టించుకోకపోవడం వల్లనే ఈ హత్య జరిగిందని రాయలసీమ జిల్లాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చిప్పగిరి లక్ష్మీనారాయణ మాదిగ ఆరోపించారు. హత్య చేసిన జాఫర్ వలీని తక్షణమే అరెస్టు చేసి హత్య గాయించిన రమాదేవి కుటుంబానికి రూ. 25 లక్షలు సహాయం చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం ఇవ్వాలి

విశాలాంధ్ర - సి.బెళగల్ : మండల కేంద్రమైన సి.బెళగల్‌లోని ఎంపీపీ స్కూల్లో శనివారం మండల విద్యాధికారి జ్యోతి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఎంఈఓ ఆ పాఠశాలలోని విద్యార్థుల ఉపాధ్యాయుల హాజరు పట్టీలను పరిశీలించి ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం నాణ్యతగా అందివ్వాలని అలాగే వంట నిర్వాహకులు భోజనశాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆమె వారికి సూచించారు. ప్రభుత్వం ఇస్తున్న కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని ఇవ్వాలని ఆమె నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కిషోర్, ఉపాధ్యాయులు వంట నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

వీకే వెంకట్రామిరెడ్డి మృతి సీపీఐకి తీరని లోటు

విశాలాంధ్ర - కర్నూలు : అనంతపురం జిల్లా సీపీఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ వీ కె వెంకట్రామిరెడ్డి మృతికి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు ఒక ప్రకటనలో సంతాపాన్ని తెలియజేశారు. వీకె వెంకట్రామిరెడ్డి విద్యార్థి దశలో ఏఐఎస్ఎఫ్ నాయకునిగా పని చేసి తర్వాత సీపీఐ నాయకునిగా,సర్పంచ్‌గా పనిచేశారు. రైతాంగం కోసం జరిగిన ఉద్యమాల్లో కరువు సమస్యలు పై, రాయలసీమ శాశ్విత కరువు నివారణ కోసం ప్రాజెక్టు ల నిర్మాణం కోసం సీపీఐ చేసిన పోరాటాల్లో ప్రధాన పాత్ర పోషించారని తెలిపారు. అనంతపురం జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమ బలోపేతం కోసం తన తుది శ్వాస వదిలేవరకునిస్వార్థంగా, నిబద్ధతతో పనిచేశారన్నారు. ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు కామ్రేడ్ వీకె ఆదినారాయణ రెడ్డి కుటుంబ సభ్యునిగా తన కుటుంబం యావత్తు కమ్యూనిస్టు ఉద్యమం కోసం అంకితమై పని చేశారని ఆయన మృతి పార్టీకి,వామపక్ష ఉద్యమాలకు తీరని లోటు.ఆయన మృతికి సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.

రోజా దర్గా అభివృద్ధికి సహకారం అందిస్తాం

విశాలాంధ్ర - కర్నూలు : రోజా దర్గా అభివృద్ధికి ఎలాంటి సహకారం కావాలన్న తమ టీజీవి సంస్థల నుండి అందించేందుకు సిద్ధంగా ఉన్నామని కర్నూల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టీ.జి. భరత్ అన్నారు. నగరంలోని 48వ వార్డులో ఉన్న రోజా దర్గా ఉరుసు కార్యక్రమంలో టి.జి భరత్ పాల్గొన్నారు. రోజా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం టిజి భరత్ మాట్లాడుతూ రోజా దర్గా ఎంతో ప్రత్యేకత కలిగినదన్నారు. మా టి.జి.వి గ్రూపు తరుపున ఇప్పటికే ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు. ఇది ఎంతోమందికి ఉపయోగ పడుతుందన్నారు. రోజా దర్గాకు కుల, మతాలకు అతీతంగా అందరూ వస్తారన్నారు. రోజా దర్గాలో అభివృద్ధి కోసం ఎలాంటి సహకారం కావాలన్న తాము చేసేందుకు ముందు ఉంటామని భరత్ చెప్పారు. రోజా దర్గా ఉరుసు, రంజాన్ నెల ప్రారంభం ఒకే రోజు రావడం ఎంతో మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు మన్సూర్ ఆలీఖాన్, రామంజనేయులు, విక్రమ్ సింగ్, రమీజ్, తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో రైతులు భూమిశిస్తూ చెల్లించాలి

విశాలాంధ్ర - హెూళగుంద : మండలంలోని అయకట్టు రైతులు సకాలంలో భూమి శిస్తును చెల్లించాలని తహశీల్దారు హుస్సేన్ సాబ్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామ విఆర్వోలు రైతుల వివరాలను సేకరించి ఈ చలాన్ ద్వారా భూమి శిస్తూ కట్టించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. మండలంలో కోటి రూపాయలు వరకు భూ శిస్తు వసూలు కావలసి ఉన్నదని భూశిస్తూ కట్టడం వల్ల రైతులకు ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని రాష్ట్రా ఖజానాకు ఆదాయం చేకూరుతుందన్నారు.రైతులు భూమి శిస్తూను చెల్లిస్తే సాగునీటి అభివృద్ధి చెరువులు కావున మరమ్మతులకు నిధులు సమకూరుతాయని స్పష్టం చేశారు. విలేకరుల సమావేశంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ దినోజ్‌కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో జగన్ పని అయిపోయింది

విశాలాంధ్ర - వెల్దుర్తి : స్థానిక వెల్దుర్తి పట్టణంలోని టీడిపి కార్యాలయంలో శుక్రవారం రోజు పాత్రికేయులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే కోటాలో టిడిపి తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన పంచమూర్తి అనురాధ 23ఓట్లతో అనూహ్యంగా గెలుపొందిందని టిడిపి మండల కన్వీనర్ బలరాం గౌడ్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. టిడిపికి కేవలం 19మంది ఎమ్మెల్యేలు మాత్రమే ప్రస్తుతానికి ఉన్నప్పటికీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మరో నలుగురు ఎమ్మెల్యేలు ఆ పార్టీపై ఉన్న అసమ్మతితో క్రాస్ వోటింగ్ వేయడం ద్వారా 23ఓట్లతో పంచమూర్తి అనురాధ సునాయాసనంగా ఎమ్మెల్సీగా గెలుపొందడం హర్షించదగ్గ విషయమన్నారు. అంతేగాక మొన్న జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా తెలుగుదేశం పార్టీ మూడు పట్టుబద్రుల ఎమ్మెల్సీలను కైవసం చేసుకుని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఊహించని విధంగా పట్టభద్రులు దిమ్మతిరిగేలా షాకిచ్చారని ఎద్దేవా చేశారు. దీంతో ఇక రాష్ట్రంలో జగన్ పని అయిపోయినట్లేనని వారు పేర్కొన్నారు. ప్రజలకు కూడా వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టేందుకు కంకణం కట్టుకున్నారని దీంతో మరోమారు ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టబోతున్నారని జోష్యం చెప్పారు ఇప్పటికైనా వైసీపీ నాయకులు టిడిపి నాయకులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడకుండ తమ అహంకారాన్ని వీడి ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పాటుపడాలని హితువు పలికారు. టిడిపి మండల కన్వీనర్ బలరాం గౌడ్, మేకనిక్ నారాయణ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు జయ రాముడు, మాజీ జెడ్పీటీసీ ఐజయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి రామచంద్ర నాముడు, పార్లమెంట్ సెల్ అధ్యక్షులు వీరభద్రుడు, తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్ గౌడ్, ఐటీడీపీ మండల కన్వీనర్ సూరి నాయుడు, నారాయణ, బజారు, మోష, రాజ రమేష్, తెలుగు కిట్టు, రమళ్లకోట శశి, మదర్ పురం మనోహర్,మహేష్, పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - పెద్దకడ బూరు : మండల పరిధిలోని నౌలేకల్ గ్రామంలో వెలసిన ఆంజనేయ స్వామి దేవాలయం ముందు ధ్వజస్థంభ ప్రతిష్ట చేసి 41 రోజులను పురస్క రించుకొని శుక్రవారం ఆదోని గంగా భవాని ఆలయ అర్చకులచే గ్రామ సర్పంచ్ పల్లవి, నరేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి జలాభిషేకం, ఆకుపూజ, కుంకుమార్చన,బిల్వార్చన,పంచామృతాభిషేకంవంటి పూజలు నిర్వహిం చారు.కొత్తగా ప్రతిష్టించిన స్వామివారి ధ్వజస్థంభానికి ప్రత్యేక పూజలు చేశారు.

రిలయన్స్ ట్రెండ్స్ నూతన స్టోర్ ప్రారంభం

విశాలాంధ్ర - కర్నూలు : భారత దేశంలో అతిపెద్ద, వేగంగా వృద్ధి చెందుతున్న అప్పారెల్ ఫుట్వేర్, యాక్ససరీస్ ప్రత్యేక చైన్ రిలయన్స్ ట్రెండ్స్ కర్నూల్ జిల్లాలోని ఆస్పిరి రోడ్ ప్రాంతంలో తమ రెండొవ నూతన స్టోర్‌ని ప్రారంభించింది. 11300 అడుగుల విస్తీర్ణం గల ఈ నూతన ట్రెండ్స్ స్టోర్ అత్యాధునిక రూపంతో మంచి నాణ్యత మరియు ఆకర్షణీయమైన దుస్తుల శ్రేణిని కలిగి ఉంది" అలాగే ఈ స్టోర్ ఆదోని ప్రాంతపు వినియోగదారుల అభిరుచికి తగిన విధంగా అందుబాటైన ధరలో మరియు తాము చెలించిన ధరకు అత్యధిక విలువని కలిగి ఉంది" ఈ పట్టణానికి చెందిన కస్టమర్లు సంతృప్తికరమైన ధరలకు ఆధునిక ఉమెన్స్ వేర్' మెన్స్ వేర్' కిడ్స్ వేర్ మరియు ఫ్యాషన్ యాక్ససరీస్ కోసం విలక్షణమైన ప్రత్యేక మరియు గొప్ప షాపింగ్ అనుభవం కోసం ఎదురుచూడవచ్చు ప్రత్యేకమైన రూ. 3999, రూ. 249, రూ. 3999 ప్రారంభోత్సవపు ఆఫర్ కింద షాపింగ్ చేస్తే ఆకర్షనీయమైన బహుమతి పొందవచ్చు" అంతే కాదు కొనుగోలు పై వినియోగదారులు రూ. 2000 విలువగల కూపన్లు పూర్తి ఉచితంగా పొందగలుగుతారు కాబట్టి గొప్ప ఫ్యాషన్ షాపింగ్ అనుభ వాన్ని ఆనందించడానికి ఆదోని ఆస్పరి రోడ్ ప్రాంతంలోని ట్రెండ్స్ స్టోర్‌కి వెళ్ళండి.

విద్యార్థులు పరీక్షలకు భయపడవద్దు

విశాలాంధ్ర - హెూళగుంద : మండలంలోని ఎల్లార్తి జడ్పీ హైస్కూల్లో శుక్రవారం హెడ్మాస్టర్ కబీర్ పాఠశాలగా అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎల్లమ్మ ఆధ్వర్యంలో సరస్వతి పూజ జరిగింది. వైకాపా యువ నాయకుడు ఎస్కే గిరి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలకు భయపడకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కోరారు. విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను ఎస్ఎస్‌వి సంఘం ఆధ్వర్యంలో పంపిణీ చేశారు పరీక్షల్లో కేంద్రంలో విద్యార్థులకు అన్ని వసతులు అధికారులు కల్పించడం జరిగిందని అన్నారు. విలువైన సమయాన్ని వృధా చేయకుండా ఇష్టపడి చదివి విద్యార్థులు అందరూ వంద ఉత్తీర్ణులై గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో గ్రామ పెద్ద రంగస్వామి, ఉపాధ్యాయులు, వీరేష్ ,చంద్రమౌళి,మూసా,దొడ్డ బసప్ప, వెంకటేష్,రవీంద్ర విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చదువులో విద్యార్థులు బాగా రాణించాలి

విశాలాంధ్ర- కొలిమిగుండ్ల : విద్యార్థులు విద్యలో బాగా రానించి తమ ఉజ్వల భవితకు బాటలు వేసుకోవాలని ఎస్ఐ రమేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం నంద్యా జిల్లా మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్ వార్షికోత్సవాన్ని ప్రిన్సిపాల్ చంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్ఐ వార్షికోత్సవ సభలో మాట్లాడుతూ పదో తరగతి లందరూ మంచి ఉత్తీర్ణత సాధించి మండలానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఉన్నత చదువులు చదివి ఉజ్వల భవితను తీర్చిదిద్దుకోవాలన్నారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఏపీ మోడల్ స్కూల్ ప్రారంభించిన నాటినుండి ప్రతి సంవత్సరం 100% ఉత్తీర్ణత సాధిస్తూ ప్రతిభ అవార్డులను పొందుతుందన్నారు. ట్రిబుల్ ఐటీలో సీట్లు సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నామన్నారు. కార్యక్రమం సందర్భంగా విద్యార్థుల కోలాటం, జానపద నృత్యాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతో అలరించాయి. కార్యక్రమంలో మోడల్ స్కూల్ అధ్యాపకులు గుర్రప్ప,రాముడు,శివలింగారెడ్డి, మధుసూదన్, ప్రసాద్, నిర్మల,ప్రశాంతి, వరలక్ష్మి,అరుణ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయంలో యాంత్రీకరణ అవసరం

విశాలాంధ్ర-దేవనకొండ : వ్యవసాయంలో యంత్రాలు ఉపయోగం చాలా విలువైందని జెడ్పీటీసీ సభ్యులు రామకృష్ణ ,ఎఓ సురేష్‌బాబు లు అన్నారు.స్థానిక వ్యవసాయ కార్యాలయం వద్ద శుక్రవారం వైఎస్సాఆర్ యంత్ర సేవ పథకం కింద మంజూరైన వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేశారు.మండల పరిధిలోని పాలకుర్తి గ్రామానికి చెందిన సిహెచ్‌సి గ్రూపుకి ట్రాక్టర్, వలసముని మిషన్, మూడు మడకలు యంత్రాలను 40 శాతం సబ్సిడీతో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సాఆర్‌సిపి నాయకులు పాలకుర్తి ప్రతాప్,ఎస్సీ ఎస్టీ సభ్యులు కాకర్ల.శాంతికుమార్, కెడిసిసి బ్యాంక్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి ,ఎఈఓ లు యోగేంద్ర, రంగన్న, జయరాం, రైతులు ,పాల్గొన్నారు.

అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

విశాలాంధ్ర - ఆదోని : వరుస దొంగతనాలతో బెంబేలెత్తిపోతున్న ప్రజలను దృష్టిలో పెట్టుకొని మూడవ పట్టణ సీఐ శ్రీరామ్ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్రాష్ట్ర దొంగల ముఠాలు అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ. 35 లక్షల విలువచేసే బంగారు వెండి ఆభరణాలు, కారు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో డిఎస్పీ వినోద్ కుమార్ మాట్లాడుతూ గత ఏడాది జులై 15వ తేదీన పట్టణంలోని అరుంధతి నగర్ లో నివాసం ఉంటున్న సంధ్యారాణి ఇంట్లో ప్రవేశించి మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ అంటూ నమ్మించి ఇంట్లో చొరబడి, మాయమాటల్లో పెట్టి చేసిన దొంగతనంలో 90 గ్రాముల ఆభరణాలు రికవరీ చేయడం జరిగింది. కేసు నమోదు చేసుకున్న మూడో పట్టణ పోలీసులు కేసు దర్యాప్తుల్లో భాగంగా సిసి పుటేజ్ ఫోటోల ఆధారంగా కర్ణాటకలోని శివ మొగ్గ పోలీస్ స్టేషన్లో యోగేష్, కెంచప్పలపై పలు కేసులు నమోదయ్యాయి. పిటి వారింట్ ద్వారా కర్ణాటక సభ్యులు నుండి దొంగలను తీసుకొచ్చి విచారించగా మొత్తం ఎనిమిది కేసులలో ముద్దాయిలుగా ఉన్నారు. ఆదోనిలో నాలుగు కేసులు, చిప్పగిరి, మాధవరం, కొత్తపేట సుంకేసుల, గుత్తి పెట్రోల్ బంక్ కేసులలో దొంగతనాలకు పాల్పడిన ఇద్దరిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 500 గ్రాముల బంగారు ఆభరణాలు, 475 గ్రాముల వెండి ఆభరణాలు రికవరీ చేసి, దొంగతనాలకు ఉపయోగించిన మారుతి షిఫ్ట్ కే 17 ఎం 7835 కారును సీజ్ చేయడం జరిగిందని అన్నారు. చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని వారు తెలిపారు. ఈ సమావేశంలో మూడవ పట్టణ సీఐ శ్రీరాం, ఎస్సై సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

షాక్ సర్క్యూట్‌తో బొలెరో వాహనంలో మంటలు

విశాలాంధ్ర - సి.బెళగల్ : బొలెరో వాహనంలోని బ్యాటరీ లో షాక్ సర్క్యూట్ తో బొలెరో వాహనంలో మంటలు వ్యాపించి ముందు భాగం పూర్తిగా కాలిపోయింది. మండల కేంద్రమైన సి.బెళగల్ లోని థియేటర్ సమీపంలో బురుగుల బట్టీ యజమాని రామ్మోహన్ రెడ్డికి చెందిన బొలెరో వాహనంలోని బ్యాటరీ షాక్ సర్క్యూట్ కావడంతో మంటలు వ్యాపించాయి. గమనించి మంటలు ఆర్పే లోపే వాహనం ఇంజన్ భాగం అంతా పూర్తిగా కాలిపోయింది. అలా కాలిపోవడంతో దాదాపు రెండు లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు.